WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-12-2024

## నేర నివారణలో కొత్త ప్రమాణాలు

- ప్రజల భద్రత కోసం పోలీసుల నిరంతర కృషి
- మహిళా భద్రతకు శీ టీమ్స్ విస్తృత కృషి
- సైబర్ నేరాలపై పెరుగుతున్న పోరాటం
- ఆస్తి నేరాల పునరుద్ధరణలో వచ్చిన అవరోధాలు
- రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు
- ముస్కాన్ ఆపరేషన్ ద్వారా పిల్లల రక్షణలో విజయం
- అధునిక సాంకేతికతలతో పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులు
- సమర్థవంతమైన పిటిషన్ నిర్వహణతో 99% పరిష్కారం
- టాస్క్ ఫోర్స్ విజయాలు రూ.3.67 కోట్ల ఆస్తి స్వాధీనం
- కుటుంబ వివాదాల కారణంగా హత్యల్లో పెరుగుదల
- 2024 ఖమ్మం క్రైమ్ గణాంకాలు

03






## రామయ్యకు రత్నాంగి కవచాలు

భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారికి రూ.40 లక్షల విలువైన, 51 వేల రత్నాలు పొదిగిన రత్నాంగి కవచాలను హైదరాబాద్ కి చెందిన పిన్నమనేని బాలమురళీకృష్ణ, శాంతి దంపతులు సమర్పించారు. భద్రాచలం, డిసెంబర్ 28 మహ: భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారికి రూ.40 లక్షల విలువైన, 51 వేల రత్నాలు పొదిగిన రత్నాంగి కవచాలను హైదరాబాద్ కి చెందిన పిన్నమనేని బాలమురళీకృష్ణ, శాంతి దంపతులు సమర్పించారు. శనివారం యాగశాలలో సంప్రోక్షణ కార్యక్రమాలను పూర్తి చేసి, అధికారికంగా ఆలయ ఈవో ఎల్ రమాదేవికి రత్నాంగి కవచాలను సమర్పించారు. ఆదివారం స్వామివారి అబిషేకం అనంతరం భక్తులందరూ రత్నాంగి కవచాలతో అలంకరించిన సీతా రాములను దర్శించుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి ఏర్పాట్లు చేస్తున్నారు.

భద్రాచలం,మహా



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

### మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆదేశాలు

ఖమ్మం, డిసెంబరు 28, మహా: ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి, సర్వే సమర్థతపై పలు సూచనలు చేశారు.

02



02

# మట్టిరోడ్లకు మహర్దశ

## రూ 2.40 కోట్లతో 70 సీసీ రోడ్ల నిర్మాణం

### 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తాం: మున్సిపల్ చైర్మన్

ఇల్లందు మున్సిపాలిటీలో విలీనమైనటువంటి పంచాయతీ మట్టిరోడ్లకు మహర్దశ రానుంది.. మున్సిపాలిటీ విస్తరణలో భాగంగా సుదిమల్ల, పంచాయతీల సంబంధించిన సత్యనారాయణపురం, 24 ఏరియా, చెరువు కట్ట గ్రామాలు వార్డులు అప్పటి మున్సిపాలిటీలో ఉన్న రెండో వార్డ్ లో 24 ఏరియా చెరువు కట్ట, ఇల్లందులో పాడుకు చెందిన నాలుగో వార్డులో సత్యనారాయణపురం గ్రామాలు విలీనమయ్యాయి. అనంతరం కొద్ది రోజుల తర్వాత మున్సిపాలిటీలోని వార్డుల విభజన మార్పులు చేర్పుల క్రమంలో సత్యంపురం గ్రామాన్ని మున్సిపాలిటీ ఒకటో వార్డుగా,24 ఏరియా, చెరువు కట్ట గ్రామాలను23 వార్డు ఏర్పాటుతోపాటు మరికొంత భాగాన్ని 22 వార్డులో కలిపారు.

ఇల్లందు, మహా



"మరో నెల రోజుల్లో మా మున్సిపల్ పరిపాలన పూర్తికానుందని మా పరిపాలన పూర్తయ్యలోగా విలీన గ్రామాల చెందిన నూతనంగా ఏర్పడినటువంటి ఒకటి 22 23 వార్డులో పూర్తిగా మట్టితో ఉన్నటువంటి రోడ్లన్నిటిని సిసి రోడ్లుగా మార్చుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలిపాటి వెంకటేశ్వరరావు రోజుల్లో ఈ ప్రక్రియ అంత పూర్తి చేసి ప్రారంభోత్సవాలు సైతం చేస్తామ న్నారు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని నిధులు సైతం మంజూరై ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా విలీన గ్రామలో అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వం ఇందుకు అవన రమైనటువంటి నిధులను మంజూరు చేస్తుందని ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్నటు వంటి రవాణా సమస్యే పూర్తికానున్నట్లు తెలిపారు.

- మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

## ప్రజా ఉద్యమాలను బలపరచండి

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**వైరా, డిసెంబర్ 28, మహా:** ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ప్రజా ఉద్యమాలను ప్రజలు, శ్రేయోభిలాషులు బలపరిచి అన్ని విధాలుగా పార్టీ విస్తరణకు సహకరించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కోరారు. శనివారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడెపూడి వెంకటేశ్వరరావు భవానంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైరా నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలపై పోడు రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల పక్షాన సిపిఎం పోరాడిందని చెప్పారు. భవిష్యత్తు ఉద్యమ పోరాటాలు కోసం ప్రజలు అన్ని విధాలుగా సిపిఎం పార్టీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి మూడో వారంలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు ముఖ్యమైన వాటిపై పోరాటాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవరి మొదటి వారం నుంచి డివిజన్ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమ రూపకల్పన కోసం జనవరి రెండోవ తేదీన వైరా డివిజన్ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ ఏన్కూరు మండల కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, పార్టీ మండలాల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కే.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మట్టిరోడ్లకు మహర్దశ

## రూ 2.40 కోట్లతో 70 సీసీ రోడ్ల నిర్మాణం

**ఇల్లందు,డిసెంబర్, 28 మహ :** ఇల్లందు మున్సిపాలిటీలో విలీనమైనటువంటి పంచా యతీ మట్టిరోడ్లకు మహార్ధశ రానుంది.. మున్సిపాలిటీ విస్తరణలో భాగంగా సుదిమల్ల, పంచాయతీల సంబంధించిన సత్యనారా యణపురం, 24 ఏరియా, చెరువు కట్ట గ్రామాలు వార్డులు అప్పటి మున్సిపాలిటీలో ఉన్న రెండో వార్డ్ లో 24 ఏరియా చెరువు కట్ట, ఇల్లందులో పాడుకు చెందిన నాలుగో వార్డులో సత్యనారా యణపురం గ్రామాలు విలీనమయ్యాయి. అనంతరం కొద్ది రోజుల తర్వాత మున్సిపాలిటీలోని వార్డుల విభజన మార్పులు చేర్పుల క్రమంలో సత్యంపురం గ్రామాన్ని మున్సిపాలిటీ ఒకటో వార్డుగా,24 ఏరియా, చెరువు కట్ట గ్రామాలను23 వార్డు ఏర్పాటుతోపాటు మరికొంత భాగాన్ని 22 వార్డులో కలిపారు. నాటినుండి నేటి వరకు కొత్తగా విలీనమైనటువంటి ఈ ప్రాంతాల అభివృద్ధిపై నాటి ప్రభుత్వాలు దృష్టి సారించకపో గత ఏడాది ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలో విలీన గ్రామపంచాయతీల రోడ్ల అభివృద్ధికి నిధులను మంజూరు చేసింది అందులో భాగంగా 1 23 22 వార్డుల పరిధిలోని దాదాపు 70 మట్టి రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల 40 లక్షల రూపాయలు ఇప్పటికీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక కొలతలు మున్సిపాలిటీలో విలీనంతో నైనా గ్రామపంచాయతీలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులు ఇక్కడ తొలుగుతాయని గడిచిన 10 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ ఆ పదేళ్ల కాలంలో ఎలాంటి మార్పులు చేర్పులు రాకపోవడంతో విలీన గ్రామాల చెందిన ప్రజలు అసహనంతో ఉండగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకొచ్చి ఏడాది కాలంలో విలీన గ్రామపంచాయతీలో అభివృద్ధిపై దృష్టి సారించడం కొంత ఊరట కలిగింది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో డ్రైనేజీలు వీధిలైట్లు మంచినీటి సౌకర్యం కల్పించినవారు. అంతర్గతం మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చిదే ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి రవాణా సదుపాయ ఇబ్బందులు తొలిగు తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆదేశాలు

**ఖమ్మం, డిసెంబరు 28, మహా:** ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి, సర్వే సమర్థతపై పలు సూచనలు చేశారు. కమిషనర్ పేర్కొన్న ప్రకారం, సర్వే ప్రారంభానికి ముందే డాక్యుమెంట్లు, అవసరమైన సమాచారం గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇంటింటి సర్వే సమయంలో ఖచ్చితమైన వివరాలు సేకరిం చడంతో పాటు ఇంటి సభ్యుల సంఖ్య, కుటుం బాల గణన, ఇల్లు వ్యక్తిగతమేనా లేదా అద్దెకు ఉంటున్నారా అనే సమాచారం డాక్యుమెంట్ల ఆధారంగా సేకరించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి ఫోటో, ఇంటి యజమాని లేదా నివాసి తుల ఫోటోలను సర్వే సమయంలో అప్లోడ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. సర్వేలో పొరపాట్లకు తావులేకుండా అధికారుల దృష్టిని ఆ విషయాలపై మరింత కేంద్రీకరించాలని సూచించారు. కొత్తగా నియమితులైన వార్డు ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చి, ప్రజా సంబంధాల అనుభవం ఉన్న వార్డులకు కేటాయించి సర్వే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇళ్ల సర్వే ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడంలో వేగం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే సజావుగా సాగితే, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారందరికీ సకాలంలో లబ్ధి చేకూరుతుందని కమిషనర్ నొక్కిచెప్పారు.

# నేర నివారణలో కొత్త ప్రమాణాలు

## ప్రజల భద్రత కోసం పోలీసుల నిరంతర కృషి



**ఖమ్మం, డిసెంబరు 28, మహా:** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ 2024 సంవత్సరానికి సంబంధించిన నేర గణాంకాలను విడుదల చేసింది. ఈ నివేదికలో నేరాల పెరుగుదల, పునరుద్ధరణలో వచ్చిన అవరోధాలు, మహిళా భద్రతలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు స్పష్టమవుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల న్యాయం, భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోంది. ఈ నివేదికలో పోలీసులు చేసిన వినూత్న ప్రయత్నాలు, ప్రజల న్యాయసౌలభ్యం కోసం అమలు చేసిన పథకాలు సమగ్రంగా ఉన్నాయి. 2024 సంవత్సరానికి సంబంధించి క్రైమ్ గణాంకాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం నాడు మీడియా సమావేశం ముందు వెల్లడించారు. 2024లో ఖమ్మం జిల్లా క్రైమ్ కేసులు 16 శాతం పెరిగి 8,873కి చేరాయి. ఇది ప్రజలు పోలీసులపై పెరిగిన విశ్వాసానికి సంకేతమని పోలీసులు పేర్కొన్నారు. పిటిషన్ వ్యవస్థలో అత్యధిక కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ 99.44 శాతం రిజల్ట్ సాధించడం విశేషం.

### 2024లో నేరాల పెరుగుదల, కొత్త సవాళు

2024లో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కి సంబంధించిన నేర గణాంకాలు ఆసక్తికరమైన మార్పులను చూపించాయి. కేసుల సంఖ్య 16 శాతం పెరిగి 8,873కి చేరింది. పిటిషన్ వ్యవస్థలో 17,056 పిటిషన్లు స్వీకరించగా, 16,961 పరిష్కరించబడ్డాయి. పెండింగ్ పిటిషన్లు 95కి చేరాయి, పరిష్కార శాతం 99.44%గా నిలిచింది.

### ఆస్తి నేరాలు - పునరుద్ధరణలో తగ్గుదల

ఆస్తి నేరాలు 50.2 శాతం పెరిగి 700కి చేరాయి. అయితే పునరుద్ధరించిన ఆస్తి విలువ రూ.15.59 కోట్లుగా ఉంది. ఇది గత సంవత్సరం 35 శాతం ఉండగా, 2024లో 28 శాతానికి తగ్గింది.

### మహిళలపై నేరాలు - షి టీమ్స్ ప్రత్యేక చర్యలు

మహిళలపై నేరాలు 858కి చేరాయి, అత్యాచారాలు 14 కేసులు పెరిగి 70కి చేరాయి. మహిళల హత్యలు 8 నుంచి 13కి పెరిగాయి. శీ టీమ్స్ చురుకైన చర్యలతో 18 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో పాటు, 5,758 మంది ప్రజలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. భారోసా కేంద్రం ద్వారా 167 బాధితులకు న్యాయ, వైద్య సహాయాలు అందించారు.

### సైబర్ నేరాలు - భారీ పెరుగుదల

సైబర్ నేరాలు 61 శాతం పెరిగి 2,148కి చేరాయి. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా మోసాలు ప్రధానంగా నమోదయ్యాయి. బాధితులకు తిరిగి రూ.5.21 కోట్ల నష్టం రికవర్ చేయగలిగారు.

### రోడ్డు ప్రమాదాలు - నివారణకు కఠిన చర్యలు

రోడ్డు ప్రమాదాలు 11.9 శాతం పెరిగి 785కి చేరాయి. మరణాల సంఖ్య 48 పెరిగి 281కి చేరింది. బ్లాక్ స్పాట్ల సరిదిద్దడం, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, డ్రైవింగ్ అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాల నియంత్రణకు ప్రయత్నించారు.

### ముస్కాన్ ఆపరేషన్ - పిల్లల రక్షణ

ముస్కాన్ ఆపరేషన్ ద్వారా 149 పిల్లలు రక్షించబడ్డారు. వీరిలో 79 మంది తల్లిదండ్రులకు అప్పగించగా, 21 మంది పిల్లలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

### టాస్క్ ఫోర్స్ విజయాలు

టాస్క్ ఫోర్స్ 333 కేసులు నమోదు చేసి, రూ.3.67 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. 1,093 నిందితులను అరెస్ట్ చేసి, ఆధునిక సాంకేతికతలతో నేరాలను నియంత్రించగలిగింది.

## 108 కేజీల నాటు సారా బెల్లం పట్టివేత

**మణుగూరు, డిసెంబర్ 28, మహా:** నాటు సారా తయారీకి ఉపయోగించే 108 కేజీల బెల్లన్ని తరలిస్తుండగా శనివారం ఉదయం ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆశ్వాపురం మండలం పిచ్చుకల తండా గ్రామానికి చెందిన బదావత్ కోటేశ్వర రావు, కొత్తగూడెం పెద్ద బజారుకు చెందిన సంజయ్ లడ్డ ఇద్దరు కలిసి నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం,



పటికలు తమ దగ్గర ఉన్న ట్రక్ లో కొత్తగూడెం నుంచి తీసుకు వచ్చి పిచ్చుకల తండ గ్రామ శివారున అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది దాడులు నిర్వహించి (108) కేజీల బెల్లం, (05)కేజీల పటిక, (02) లీటర్ల నాటుసారా, అశోక్ లేలాండ్ ట్రక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పర్చుకొని, (100) లీటర్ల బెల్లం పానకం సంఘటన స్థలంలో ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, రమేష్, ప్రసన్న, శ్రీను, అమల పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మణుగూరు, డిసెంబర్ 28, మహా :** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. కార్మికుకులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన శనివారం కార్మికుల దీక్షలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని, పదవీ విరమణ సమయంలో రూ.ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం న్యాయం చేయాలని లేని పక్షంలో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిశాల రాములు, ఆర్ మధుసూదన్ రెడ్డి, గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు కొంద్రు గౌరీ, గ్రామపంచాయతీ నాయకులు రంగా సదానందం, గాజుల వెంకటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లంచంతో పట్టుబడ్డ సర్వేయర్



**అశ్వారావుపేట/దమ్మపేట, డిసెంబర్ 28, మహా:** దమ్మపేట మండలంలో భారీ లంచం కేసు వెలుగు చూసింది. గాంధీనగర్ ప్రాంతంలో మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం ఏకంగా 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా, ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని బృందం పాల్గొంది. సర్వే విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మెరుగు వెంకటరత్నాన్ని అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సొమ్ము కోసం లంచాలకు పాల్పడటం వివాదాస్పదంగా మారింది.

మహా పత్రిక
ANN తెలుగు

# నలుగురు మావోయిస్టు సభ్యుల లొంగుబాటు



**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** నిషేధిత సీపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన నలుగురు సభ్యులు, ఒక దళసభ్యుడు జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగి పోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రకటనలో తెలిపారు. ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం మావోయిస్టు పార్టీ సభ్యులు పూనెం పాక్షి,వెట్టి దేవ, మడకం ఉంగి, రవ్వ సోమ, దళ కమిటీ సభ్యులైన మడివి గంగి మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చకపోవడం, పార్టీపై ప్రజల్లో ఆదరణ సన్నగిల్లడం,వంటి సమస్యలతో లొంగిపోయారన్నారు. లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులు పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నారని, ఆయన వెల్లడించారు. వీరిపై పలు రివార్డులు ఉన్నాయని ఆయన తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి రివార్డులు, పునరావాసం అందిస్తామన్నారు. ఇకనైనా మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను మరసి జీవన ప్రవంతిలో కలిసే విధంగా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

# కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలి



**మణుగూరు, డిసెంబర్ 28 మహా :** ఓసిపి -2 గనిలో జరిగిన ప్రమాదంపై విచారణ పేరుతో అధికారులు డోజర్ ఆపరేటర్ ను వేధించడం,కార్మికులపై కక్ష సాధింపు చర్యలను వెంటనే మానుకోవాలని, హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ మరణానికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపించారు. అధికారులు ఎస్.ఓ.పి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) పాటించకపోవడం వల్లనే ప్రమాదం చోటుచేసుకుంద న్నారు. ప్రమాదము జరిగిన సమయంలో మైనింగ్ సర్దారు లేదా సూపర్వైజర్ లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగినట్లు స్పష్టమవుతుందన్నారు. సంఘటన నుండి ఓ అధికారి తప్పించుకోవడం కోసం అక్కడే పనిచేస్తున్న మరో ఆపరేటర్ ను ప్రమాదానికి బాధ్యుడిని చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ప్రమాదానికి సంబంధం లేని డోజర్ ఆపరేటరును విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని, దీనిని హెచ్ఎంఎస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు . బాధిత కార్మికునికి అన్యాయం జరిగితే సహించేది లేదని, యాజమాన్యం స్పందించుకుంటే తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోడి పెల్లి శ్రీలత, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పరాపు సారయ్య, రకీబ్, సంజీవ్, రామకృష్ణ, షబ్బీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 6 కోట్లు అప్పు చేసి పరారైన సుతారి మేస్త్రి

**నేలకొండపల్లి, డిసెంబర్ 28 మహా :** అందినకాడికల్లా అప్పులు చేసి... ఆపై మాయం మైన ఘటన పై పోలీసులు ఆరా తీస్తున్నారు... అప్పులు చేసి మాయమైన షేక్ రఫీ అనే వ్యక్తి కనిపించటం లేదని... తన సహచర వ్యాపార భాగస్వామి కె. లక్ష్మయ్య అనే వ్యక్తి స్థానిక పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా... తమను నమ్మించి డబ్బులు తీసుకుని మోసం చేశారని శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందింది. ఈ మేరకు రఫీ తో పాటు ముగ్గురు పై కేసు నమోదు చేశారు. దీంతో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. శనివారం లక్ష్మయ్య ను ఎస్సై విచారించారు. రఫీ నిర్వహించిన దుకాణంను సందర్శించి, అందులో ఉన్న స్టాక్ ను పరిశీలించారు. కూసు మంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ లు విచారిస్తున్నారు.



# నిబద్ధత అవసరం

- ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ విధానాలు పాటించాలి
- మాతా శిశు సంక్షేమంపై ప్రాధాన్యత ఇవ్వండి
- వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి.రవీంద్ర నాయక్

**ఖమ్మం , డిసెంబర్ 28 , మహా:** వైద్య సేవల అమలు విషయంలో సిబ్బందికి నిబద్ధత అవసరమని వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం నాడు ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. కేంద్రంలో ఉన్న అన్ని గదులు, ఫార్మసీ స్టాక్, బిన్ కార్డులు పరిశీలించారు. మందుల సరఫరా, రిజిస్టర్ వివరాలు, -ఔషధి ద్వారా ఇండెంట్ ప్రక్రియలను సమీక్షించారు. స్టోర్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏఎన్సీ చెకప్, అనేమియా గుర్తింపు సేవలను మరింత సమంర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. బర్త్ ప్లాన్ నిర్వహణ సేవలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలన్న ఆయన, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమణ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిబద్ధతతో సేవలు అందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.ప్రతి పీహెచ్‌సీలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, శానిటేషన్ నిబంధనలను పాటించాలని డాక్టర్ రవీంద్ర నాయక్ ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విధానాలను అమలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలకు అనుగుణంగా సేవలు అందిం చాలని, పేద ప్రజలకు అందుబాటులో వైద్యం ఉండేలా చూడాలని సూచించారు. ఐఈసీ విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య కార్య క్రమాలను చేరవేయాలని, టీబీ వంటి సంక్రమణ వ్యాధుల నివారణలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి హెల్త్ సెంటర్ సిబ్బంది తమ విధులను నిబద్ధతతో నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.కళావతి బాయి, డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోరకు ఉద్యమించాలి

**నేలకొండపల్లి, డిసెంబర్ 28 మహా:** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. మండల 'కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయాలని గ్రామ స్థాయి నుంచి ఆందోళనలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసందని అన్నారు. ప్రభుత్వం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం, అన్ని గ్రామాలకు క్యాలెండర్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు క్యాలెండర్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు శీలం వెంకటలక్ష్మి, పాకనాటి గోపిరెడ్డి, మరికంటి రేణుబాబు, గొలుసు రవి, మాదాసు ఆదాం, కమదన ప్రవీణ్, ఉస్సేన్, కనక ప్రసాద్, నేరళ్ల నరసింహారావు, సోడ పొంగు ప్రశాంత్, శంకర్, సామేల్, కాంతారావు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్

**నేలకొండపల్లి, డిసెంబర్ 28 మహా:** పంచాయతీ అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ ను ప్రతీ పంచాయతీలలో సిద్ధం చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీవో. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ యం.యర్రయ్య పేర్కొన్నారు. శనివారం నేలకొం డపల్లి మేజర్ పంచాయతీ లో జీపీడీపీ గ్రామ సభను నిర్వహిం చారు. సభలో గత బడ్జెట్..పనుల వివరా లను చదివి వినిపించారు. 2025-26 సంవత్సరంకు సంబం ధించి తాత్కాలిక యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు. వివిధ పనులను సభ దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పోర్టల్లో నమోదు చేయాలని స్పెషల్ ఆఫీసర్ ఆదేశించారు. అదే విధంగా అత్యవసరమైన పనులను గుర్తించారు. బడ్జెట్‌కు తగ్గట్టుగా తయారు చేయనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

05
FOLLOW: @ANNTELUGU
29-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**సత్తుపల్లి, డిసెంబర్ 28:మహా:** ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు.శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ, అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం, డాక్యుమెంట్లు, సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసు కున్నారు. ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని, అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని, లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని, ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధి,కారు లకు సూచించారు. డివిజనల్ పంచా యతీ అధికారి రాంబాబు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ సమస్యల పరిష్కరించాల్సిందే

**నేలకొండపల్లి, డిసెంబర్ 28 మహా:** గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల ను వెంటనే పరిష్కరించాల్సిందేనని యూనియన్ మండల అధ్యక్షుడు రహిముతుల్లా డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ... శనివారం మండల కేంద్రంలో సమ్మె దీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడా రు...పంచాయతీలలో పని చేసే మల్టీఫర్పస్ వర్కర్స్ సమస్యల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని అన్నారు. వెంటనే జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రతీ నెలా 1 వ తారిఖున వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. మల్టీఫర్పస్విధానం ను రద్దు చేయాలని కోరారు. ఆదివారం సెలవు రోజు ప్రకటించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సంఘం నాయకులు వంగూరి నాగరాజు, వాచేపల్లి అనిత, వెంకటేశ్వర్లు, బొడ్డు ఆంజనేయులు, కస్తాల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ

**వైరా, డిసెంబర్ 28, మహా:** వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. రతన్ టాటాకు ఎంపీ నివాళి. ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్వర్ణి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు వరప్రసాద్, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అందరి కలియకతోనే ఏదైనా సాధ్యం

**పాలేరు, డిసెంబర్ 28, మహా:** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమో క్రసీల విలీన సభను జయప్రదం



చేయాలని కోరుతూ శనివారం ఉదయం కూసుమంచి మండల కేంద్రంలో సబ్ డివిజన్ కార్యదర్శి ఐ వెంకన్న అధ్యక్షతన న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు జెండా ఊపి జీపు ప్రయాణం ప్రారంభించారు .ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అర్ధవలస అర్ధ భూస్వామి వ్యవస్థని కి వ్యతిరేకంగా పోరాటం చేయాలనిదేశంలో మతోన్మాద బీజేపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు నరహంతక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రాంరెడ్డి పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు పొట్లపల్లి విప్లవ కుమార్ ఖమ్మం జిల్లా సభ్యులు ఎం భార్గవ్. కొనిజర్ల మండల ఎన్డి కార్యదర్శి ఎస్కే కాసిం రూరల్ మండల కార్యదర్శి శ్రీలం సుదర్శన్ పాలేరు డివిజన్ నాయకులు ఎస్కే రహీం జిల్లా నాయకులు జన్నారం వెంకన్న పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## సుందరయ్యకి నివాళులర్పించిన సుధాకర్

**ఉన్నాడా డిసెంబర్ 28 (మహా న్యూస్) :** తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామ పంచాయతీ సీకే న్యూస్ విలేకర్ కొత్తపల్లి విజయ్ తండ్రి గారు



పంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య గారికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ గారు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వారాల అజయ్, సెక్రెటరీ దుగ్గిదేవర రవీంద్ర, భూక్యా అంజయ్య, బుచ్చిబాబు, జమల్ పాల్గొన్నారు.

## వివేకానంద భారతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటారు

**సత్తుపల్లి , డిసెంబర్ 28, మహా:** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని రామకృష్ణ మఠం



హైదరాబాద్ శాఖ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ తెలియజేశారు. రామకృష్ణ -వివేకానంద బావ ప్రచార పరిషత్ 6వభక్త సమ్మేళనము మొదటి రోజు కార్యక్రమం శనివారం స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి సభా వేదిక వద్దకు రెండువేల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన జరిగింది. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ ఈ ప్రదర్శనను ప్రారంభించారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**ఖమ్మం సిటీ, డిసెంబర్ 28, మహా:** ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు



మరియు ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్ లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు.

FOLLOW: @ANNTELUGU
29-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## జిల్లా వ్యాప్తంగా 25.70 లక్షల మొక్కల పెంపకం

**నేలకొండపల్లి, డిసెంబర్ 28 మహా:** జిల్లాలోని నర్సరీలలో 25.70 లక్షల మొక్కల పెంపకం కోసం చర్యలు శర వేగంగా పూర్తి చేస్తున్నట్లు అడిషనల్ డీఆర్డీవో శిరిష పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం, మోటాపురం, చెన్నారం తదితర గ్రామాలలో శనివారం నర్సరీలను పరిశీలించారు. ఈజీఎస్ సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు... జిల్లాలోని 589 గ్రామపంచాయతీ నర్సరీల ద్వారా వచ్చే ఏడాది మొక్కల పెంపకం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా వరకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పాత వాటి స్థానంలో నూతనంగా కన్వర్షన్ –కోసం 12.49 లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 62 లకల పని దినాలు లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 54.33 పని దినాలు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన పని దినాలను మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదిలో జిల్లాలో చేపట్టే పనులను గుర్తింపు కోసం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి సిద్ధం చేసినట్లు తెలిపారు. కూలీలకు పనుల కొరత లేకుండా తగిన పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, ఆయాపంచాయతీ ల ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరుల ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, డిసెంబర్28:మహా:** పట్టణ పరిధిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ పండుగ అనంతరం క్రైస్తవ పాస్టర్లు ఏర్పాటుచేసిన ప్రేమ విందుకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక వేడుకను ప్రపంచ దేశాలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటాయని. యుగపురుషుడు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలలో పాలుపంచుకోవడం తమకు సంతోషాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. క్రిస్మస్ సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సంఘాలతో ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, నగర కౌన్సిలర్లు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు అలవాల కరుణాకర్, హెూప్స్ మినిస్ట్రీస్ నిర్వాహకులు శామ్యూల్ జాషువా, క్రిస్టియన్ సహెూదరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# జనావాసాల్లో గ్యాస్ నిల్వల కలకలం

## ప్రమాదంలో ప్రజల ప్రాణాలు

**అశ్వారావుపేట, డిసెంబర్ 28, మహా:** అశ్వారావుపేటలోని గుర్రాల చెరువు రోడ్డులో ఉన్న రైస్ మిల్ ప్రాంతంలో ఒక ఇంట్లో నిల్వ ఉంచిన 26 నిండు గ్యాస్ బండలు, 3 ఖాళీ బండలు స్థానికులను ఉలికిపాటుకు గురిచేశాయి. జనావాసాల మధ్య ఇలాంటి ప్రమాదకర నిల్వ ఉండటంతో స్థానికులు భయంతో అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. గ్యాస్ బండలు నిల్వ ఉంచిన వ్యక్తిని ప్రశ్నించగా, తనకు అనుమతులు ఉన్నాయని ఆయన వాదించాడు. అయితే, ఇదే ప్రాంతంలో ఇప్పటికే 20 ఏళ్లుగా ఒక స్టాక్ పాయింట్ నడుస్తుండగా, కొత్తగా మరో నిల్వ కేంద్రానికి అనుమతి ఇచ్చారనే విషయంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల్లో ఇలాంటి స్టాక్ పాయింట్లు ఎలా అనుమతిస్తారనే ప్రశ్నతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ప్రమాదకర నిల్వలను వెంటనే ఖాళీ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



### స్వాధీనం చేసిన గ్యాస్ బండలు

అధికారులు ఘటనాస్థలిలో ఉన్న 26 నిండు గ్యాస్ బండలు, 3 ఖాళీ బండలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అంశంపై ప్రత్యేక దర్యాప్తు జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. జనావాసాల మధ్య గ్యాస్ బండలను నిల్వ ఉంచడం తీవ్ర ప్రమాదానికి దారితీస్తుందనే విషయం స్పష్టమవడంతో ఈ చర్యకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రెండవ రోజు టోకెన్ సమ్మె కొనసాగింపు

**రఘునాథపాలెం, డిసెంబర్ 29:మహా:** ముగ్గురు మంత్రులు ఉన్నా పంచాయతీ సిబ్బంది నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలో టోకెన్ సమ్మె రెండవ రోజుకి చేరింది. ఎం.డి.వో. కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల నాయకులు శనివారం ఈ సమ్మెలో పాల్గొన్నారు.కార్మిక సంఘాల నేతలు తోట రామాంజనేయులు, యన్. నవీన్ రెడ్డి, జి. రామయ్య, మంద వెంకటేశ్వర్లు, పిట్టల మల్లయ్య ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు గత అనేక నెలలుగా వేతనాలు లేకపోవడంతో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. కార్మికుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా పంచాయతీ సిబ్బందికి సంబంధించిన సమస్యలు పరిష్కరించకపోవడంపై నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కె. శ్రీనివాస్, జేఏసీ నాయకులు జి. రామ్ దాస్, నెహ్రూ, భద్రు, సంపత్, వెంకటేష్, విజయలక్ష్మి, కృష్ణ, వీరయ్య, రవి, శ్రీను, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.